అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ



అభివృద్ధి పనుల గురించి జెడ్సీతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

ఆల్విన్‌కాలనీ: నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ అన్నారు. కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో శుక్రవారం జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌తో కూకట్‌పల్లి, వివేకానందనగర్, ఆల్విన్ కాలనీ, హైదర్‌నగర్ డివిజన్‌లలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న పనులు త్వరగా పూర్తి చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తి పనులను త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, అవసరమైతే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి అధిక మొత్తంలో మంజూరు అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా వర్షాకాలంలో దెబ్బతిన్న రోడ్లను వెంటనే పునరుద్ధరించాలన్నారు. చెరువుల సుందరీకరణ, పార్కులు, శ్మశాన వాటికలను అభివృద్ధి చేయాలన్నారు. ఉషా ముళ్లపూడి కమాన్ నుంచి ఎల్లమ్మ బండ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాలను దూరంగా జరిపే విధంగా చూడాలన్నారు. ప్రగతి నగర్ నుంచి జేఎన్‌టీయూ వరకు ఫ్లై ఓవర్ పనులు వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, దీనివల్ల ట్రాఫిక్ కష్టాల నుంచి ప్రజలకు ఉపశమనం లభిస్తుందని వివరించారు. సమావేశంలో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, జీహెచ్ఎంసీ అధికారులు ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని శ్రీనివాస కాలనీకి చెందిన షణ్ముఖ చారి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దీనికి సంబంధించిన రూ.2.50 లక్షల చెక్కును పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయినేని చంద్రకాంత్ రావు, కాశీనాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆల్విన్‌కాలనీ: హెచ్ఎంటీ హిల్స్ సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల వల్ల శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి 11:30 గంటల వరకు ఆదిత్యనగర్ ఫీడర్ పరిధిలో ఆదిత్యనగర్ హోమ్స్ వెనుక వైపు, తులసి నగర్ రోడ్డు నెంబర్ 1, 2, శుభోదయ కాలనీ, 11:30 నుంచి 1 గంట వరకు అడ్డగుట్ట ఫీడర్ పరిధిలో భాగ్యనగర్ ఫేజ్ 3లో, మధ్యాహ్నం 3 నుంచి 4:30 గంటల వరకు ఫేజ్ 2 ఫీడర్ పరిధిలో భాగ్యనగర్ ఫేస్ 3లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాజీవ్‌గాంధీ నగర్‌లో నేడు ఎమ్మెల్యే పర్యటన

మోతీనగర్: కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శనివారం రాజీవ్‌గాంధీ నగర్‌లో పర్యటించనున్నట్లు కార్పొరేటర్ సబిహా బేగం శుక్రవారం పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు ఈ పర్యటన ఉంటుందని, బస్తీ, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, ఏరియా కమిటీ సభ్యులు పాల్గొని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

మోతీనగర్: మూసాపేట డివిజన్ అవంతినగర్ తోట కమ్యూనిటీ హాల్‌లో శనివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అపోలో డయాగ్నోస్టిక్, అవంతినగర్ తోట సంక్షేమ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో బీపీ, బ్లడ్ షుగర్ టెస్ట్, దంత, నేత్ర, గొంతు, ముక్కు సమస్యలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం



మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్‌కు చెందిన ఎం.సుధాకర్‌రెడ్డి కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా శుక్రవారం భరత్‌నగర్ కూరగాయల మార్కెట్ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించటం సంతోషంగా ఉందన్నారు.

పేదలను రెచ్చగొట్టడం సరికాదు



పుష్పారెడ్డి, ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లను సన్మానిస్తున్న సునీతా మహేందర్‌రెడ్డి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి: హైడ్రా మీద నానా యాగీ చేసే నాయకులు వారి హయాంలోనే కుంటలు, నాలాలు కబ్జాకు గురయ్యాయని, అది మరిచి నేడు పేదలను రెచ్చగొట్టడం సరికాదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమితులైన పుష్పారెడ్డి శుక్రవారం భరత్ నగర్ కూరగాయల మార్కెట్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఆమెతో పాటు వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కమిటీ డైరెక్టర్లను బండి రమేష్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ జెండా, అజెండా పేద ప్రజల కోసమేనన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసమే ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. భవిష్యత్ తరాలకు సాగునీరందాలంటే చెరువుల సంరక్షణ తప్పని సరి అని అన్నారు. పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికీ పదవులు లభిస్తాయన్నారు.

కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు

కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జి పట్నం సునీతారెడ్డి అన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పుష్పారెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డైరెక్టర్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఏ పార్టీకైనా కార్యకర్తలే ప్రధానమని అన్నారు. పదవులు వచ్చిన వారు ఎంతో ఒదిగి ఉండాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్ఫూర్తి ప్రదాత కొండా లక్ష్మణ్

- ఘనంగా జయంతి వేడుకలు
- పూలమాలలు వేసి నివాళులర్పించిన నేతలు, సంఘాలు

స్వాతంత్ర్య సమరయోధుడు, తొలితరం తెలంగాణ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను శుక్రవారం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత అని వక్తలు అన్నారు. ఆయన జీవితాంతం పేదల కోసం పోరాటం చేశాడని గుర్తు చేశారు.

ఆల్విన్‌కాలనీ: స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఎల్లమ్మబండలోని ఆయన విగ్రహానికి కార్పొరేటర్లు రోజాదేవి, దొడ్ల వెంకటేష్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల కోసం తన జీవితాంతం పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ కోసం ఎనలేని పోరాటం చేశారన్నారు. ఎర్రబెల్లి సతీష్ రావు, సంతోష్‌రావు, జగదీష్‌గౌడ్, ఆంజనేయులు, నాగరాణి, వెంకటేష్‌గౌడ్, అంజిరెడ్డి, ఆంజనేయులు, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

మోతీనగర్: తెలంగాణ తొలి దశ ఉద్యమంలో దివంగత కొండా లక్ష్మణ్ పాత్ర ఎనలేనిదని టీపీసీసీ లీగల్ సెల్ మాజీ కన్వీనర్ జావిద్ అలీ అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. స్వరాష్ట్ర సాధన కోసం తొలితరం ఉద్యమకారులు, క్విట్ ఇండియా పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు.

పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో...

మూసాపేట: మూసాపేటలోని పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో జయంతి నిర్వహించారు. బీఆర్ఎస్ మూసాపేట డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ అడుగుజాడల్లో నేటి యువత నడవాలన్నారు. కార్యక్రమంలో గూడ శ్రీనివాస్, బుచ్చిరాములు, ఎంబ కృష్ణ, వల్లేకాటి మహేశ్వర్, చెరుకుపల్లి ఆంజనేయులు, శ్రీనివాస్, పాఠశాల కరస్పాండెంట్‌లు పంచశీల శ్రీనివాస్, సుకృత్ కుమార్ పాల్గొన్నారు.



ఉద్యమకారుల స్మారక చిహ్నం వద్ద నివాళి అర్పిస్తున్న వాసుయాదవ్, రాజుగౌడ్



నివాళులర్పిస్తున్న ఆల్విన్‌కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ మాధవరం రోజాదేవి

హెచ్ఎంటీ శాతవాహన నగర్ అధ్యక్షుడిగా రత్నప్రసాద్



నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ సభ్యులు

ఆల్విన్‌కాలనీ: హెచ్ఎంటీ శాతవాహన నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పి.రత్నప్రసాద్ ఎన్నికయ్యారు. శుక్రవారం సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎం. బాబూరావు, జనరల్ సెక్రటరీగా ఎం. యాదిరెడ్డి, జాయింట్ సెక్రటరీగా సీహెచ్. వెంకట్రామరెడ్డి, ట్రెజరర్‌గా టి.మదన్‌మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వి.వెంకట్‌రావు, స్పోర్ట్స్, కల్చర్‌గా రామనాథం, జోనల్ ఎగ్జిక్యూటివ్‌లుగా కెఎస్ఆర్ చౌదరి, కె.బసవలింగయ్య, బి.శంకర్‌రావు, ప్రకాష్‌లను ఎన్నుకున్నారు.

పార్కు స్థలాన్ని సంరక్షించాలి

బాలానగర్: నవజీవన్ నగర్‌లో దాదాపు రూ.7 కోట్ల విలువ చేసే జీహెచ్ఎంసీ పార్కును కొంతమంది కబ్జా చేసేందుకు కుట్ర చేస్తున్నారని, పార్కు స్థలాన్ని సంరక్షించాలని సీపీఎం మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ అన్నారు. శుక్రవారం పార్కు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ పార్కును కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పార్కు కబ్జా కాకుండా మౌలిక వసతులు కల్పించాలన్నారు. కార్యక్రమంలో పి.శంకర్, జి.జగన్, సుగుణ పాల్గొన్నారు.



వేధింపులతో ఐటీ కన్సల్టెంట్ ఆత్మహత్య!



రాజేష్ (ఫైల్)

కేపీహెచ్‌బీకాలనీ: ప్లాట్ విషయంలో మోసం చేయటంతో పాటు మానసికంగా వేధించడంతో ఓ కన్సల్టెంట్ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. కేపీహెచ్‌బీ పోలీసుల వివరాల ప్రకారం.. దాసరి రాజేష్, కుష్మల దంపతులు వెంకటరమణ గోకుల్ ఫ్లాట్స్‌లో నివాసం ఉంటున్నారు. రాజేష్ ఐటీ కన్సల్టెన్సీ నిర్వహిస్తున్నాడు. 25వ తేదీన ప్లాట్ సమస్యపై చర్చించడానికి కూకట్‌పల్లి వెళ్తున్నానని రాజేష్ భార్యకు చెప్పి వెళ్లాడు. రాత్రి అవుతున్నా రాజేష్ రాకపోవడంతో కుష్మల పలుమార్లు ఫోన్ చేసింది. ఒక్కసారి ఫోన్ ఎత్తిన రాజేష్.. వీడియో పంపుతానని చెప్పి డిస్ కనెక్ట్ చేశాడు. తిరిగి ఫోన్ చేయగా గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ లిఫ్ట్ చేసి ప్రగతి నగర్ చెరువు వద్ద ఫోన్ ఉన్నదని చెప్పాడు. దీంతో కుష్మల కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కుష్మల కుటుంబ సభ్యులు ప్రగతినగర్ చెరువు పరిసరాల్లో వెతగ్గా.. చెరువులో రాజేష్ మృతదేహం లభించింది. రాజేష్ కుష్మలకు పంపిన వీడియోలో బొంతల వినయ్, కొత్తపల్లి శ్రీనివాస్ మోసం చేయడంతో మానసిక బాధతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు తెలిపాడు. భార్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.